
**ప్రజల మాట ప్రగతి బాట**

# మానకొండూర్ నియోజకవర్గం



మానకొండూర్ రూరల్: గంగిపల్లిలో వృద్ధుడికి కరపత్రం అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న జీవీ రామకృష్ణారావు, బీఆర్ఎస్ నాయకులు



మానకొండూర్: మండల కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

## గడపగడపకూ బీఆర్ఎస్

- మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం ముమ్మరం
- పథకాలు వివరించి.. కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



ఇల్లంతకుంట: గాలిపెల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న సర్పంచ్ జితేందర్ గౌడ్, నాయకులు

మానకొండూర్, నవంబర్ 3: నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. మరోసారి కారు గుర్తుకు ఓటువేసి మానకొండూర్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ కన్వీనర్ గుర్రం కిరణ్‌గౌడ్, మండల ఇన్‌చార్జి దండబోయిన శేఖర్‌ముదిరాజ్, గ్రామ ప్రధాన కార్యదర్శి పిండి సందీప్, నాయకులు కొట్టె ప్రసాద్‌రావు, పోగాకుల రవీందర్, బాషవేణి కొమురయ్య, అశోక్ పాల్గొన్నారు.

*మానకొండూర్ మండలంలో..*

మానకొండూర్ రూరల్, నవంబర్ 3: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లి, మండలంలోని గంగిపల్లి, ముంజంపల్లి, వన్నారం, శ్రీనివాస్‌నగర్, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి వెళ్లి ప్రచారం చేశారు. గంగిపల్లిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు కరీంనగర్ కార్పొరేటర్ వాల రమణారావు, మానకొండూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ వాల ప్రదీప్ రావు, మానకొండూర్ సొసైటీ ఉపాధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటికీ ప్రచారాన్ని ప్రారంభించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను మరో సారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

*శంకరపట్నంలో..*

శంకరపట్నం, నవంబర్ 3: మండలంలోని మెట్‌పల్లి, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను తిరిగి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, సీనియర్ నాయకుడు ఉమ్మెంతల సతీశ్ రెడ్డి, వంగల కిషన్‌రెడ్డి, కొయ్యడ కుమార్ యాదవ్, తిరుపతి పాల్గొన్నారు.

*గన్నేరువరంలో..*

గన్నేరువరం, నవంబర్ 3: మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, బూర వెంకటేశ్వర్, ప్రభాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

*ఇల్లంతకుంటలో..*

ఇల్లంతకుంట, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. మండల కేంద్రంతోపాటు గాలిపెల్లి, ముస్కానిపేట గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి, మల్లుగారి వాణి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, సావనపెల్లి వనజ, ఉప సర్పంచ్ సాదుల్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు కూనబోయిన రఘు, బట్టు విజయ్, నాయకులు కూనబోయిన బాలరాజు, దేవారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అనిల్, తిరుపతి రెడ్డి, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, మీసరగండ్ల అనిల్, భాగయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



గన్నేరువరంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



శంకరపట్నం: మెట్‌పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## మద్యం తరలిస్తే కఠిన చర్యలు

తిమ్మాపూర్, నవంబర్ 3: ఎన్నికల నేపథ్యంలో పరిమితికి మించి మద్యం రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ శాఖ తిమ్మాపూర్ సీఐ జే ఇంద్రప్రసాద్ హెచ్చరించారు. గురువారం రాత్రి మన్నెంపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేయగా.. పరిమితికి మించి బైక్‌పై మద్యం తరలిస్తున్న కొయ్యడ రవి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని మద్యం, వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా అక్రమ మద్యం రవాణా, నిల్వ, అమ్మకాలు జరిగితే టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 2523నంబర్‌కు గానీ, కరీంనగర్ జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం నంబర్ 80192 63862 నంబర్‌కు గానీ, తిమ్మాపూర్ సీఐ 87126 658810 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## మొగిలిపాలెం జల్లెడ

తిమ్మాపూర్, నవంబర్ 3: మండలంలోని మొగిలిపాలెం గ్రామాన్ని శుక్రవారం సాయంత్రం తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసులు ఆధ్వర్యంలో జల్లెడ పట్టారు. మొగిలిపాలెం గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించిన పోలీసులు.. ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీట్లు, నేర చరిత్ర ఉన్న వారిని, వారి ఇండ్లను సైతం తనిఖీ చేశారు. అలాగే గ్రామంలోని వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. గ్రామంలో స్థిరపడిన వారు, ఇతర ప్రాంతాల వారి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి ఓటర్లతో సమావేశమయ్యారు. ఎవరి ప్రలోభాలకు గురకావద్దని, ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా ఇబ్బంది పెడితే తమకు



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

ఫిర్యాదు చేయాలని చెప్పారు. యువకులకు సూచనలు చేస్తూ ఎన్నికల వేళ వారికి దేశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎల్ఎండీ, గన్నేరువరం, చిగురుమామిడి ఎస్ఐలు ప్రమోద్ రెడ్డి, నరసింహారావు, రాజేశ్, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్వో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి

మానకొండూర్ రూరల్, నవంబర్ 3: ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కాగా, మానకొండూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభం కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితాను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా అందుబాటులో ఉంచాలని, అలాగే ఆన్‌లైన్‌లో కూడా పరిశీలించుకునేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. కాగా, మొదటి రోజు నామినేషన్లు ఏమీ దాఖలు కాలేదని మానకొండూర్ నియోజక వర్గ ఎన్నికల అధికారి లక్ష్మీకిరణ్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి (మానకొండూర్ తహసీల్దార్) రాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

మానకొండూర్, నవంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు కనుకం ప్రశాంత్‌తో పాటు 50 మంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, గట్టుదుద్దెనపల్లి సర్పంచ్ దేవ సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా వంద శాతం పన్నులు వసూలు చేయాలి

శంకరపట్నం, నవంబర్ 3: అన్ని గ్రామాల్లో ఈ నెల 10లోగా నూరు శాతం పన్నులు వసూలు చేయాలని డీపీవో వీరబుచ్చయ్య ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో శంకరపట్నం, సైదాపూర్, వీణవంక మండలాల ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. హాజరైన డీపీవో మాట్లాడుతూ.. శంకరపట్నం మండలంలో ఇప్పటి వరకు 70 శాతం పన్నులు వసూలైనట్లు తెలిపారు. ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. తడిపొడి చెత్తను వేరు చేసి సేకరించాలని, సెగ్రిగేషన్ షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీసీ చార్జీలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీల నిధుల వినియోగంలో నిబంధనలు పాటించాలన్నారు. అలాగే ప్రతి ఒక్క అధికారి ఎన్నికల ప్రవర్తనా నియామవళికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో హుజురాబాద్ డీఎల్‌పీవో లత, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవోలు బషీర్, ప్రభాకర్, యూనిసెఫ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కిషన్‌స్వామి, ఎస్‌బీఎం కో ఆర్డినేటర్లు రమేశ్, కల్యాణి, రవీందర్, వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 3: మండలంలోని రేణికుంట, నుస్తులాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ జయశంకర్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది సీసీ సంపత్, రాజేందర్, రవీందర్, కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

గన్నేరువరం నవంబర్ 3: ఈ నెల 5వ తేదీన కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో దివ్యాంగుల ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు ఆకుల స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా రవీందర్

తిమ్మాపూర్, నవంబర్3: మండలంలోని మొగిలిపాలెం గ్రామానికి చెందిన బీస రవీందర్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కాడె శంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

శంకరపట్నం, నవంబర్ 3: మండలంలోని మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు ఆ స్కూల్ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు దేశ్‌ముఖ్ ఇంగ్లిష్ స్టడీ మెటీరియల్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఉత్తమ జీపీఏ సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. హెచ్ఎం నీరజ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు దేశ్‌ముఖ్‌ను అభినందించారు.